GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 187 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 28-12-2024 | పేజీలు : 3

మన్మోహన్ సింగ్‌కి సీఎం రేవంత్ రెడ్డి నివాళి..

టిమీడియా,డిసెంబర్ 27,హైదరాబాద్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించారు. ఈరోజు ఢిల్లీకి చేరుకున్న ఆయన నేరుగా మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. మన్మోహన్ పార్థివదేహం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేవంత్ రెడ్డి ఈరోజే హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారు.మన్మోహన్ సింగ్ నిన్న రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహానికి రాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. ఢిల్లీ సీఎం అతిశీ, మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు.

మన్మోహన్ సింగ్‌కు కేంద్ర కేబినెట్ ఘన నివాళి

- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- ఉదయం 9.30 గంటలకు అంతిమ యాత్ర!

టి మీడియా, డిసెంబర్ 27, ఢిల్లీ:

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారిక లాంఛనాలతో రాజ్‌ఘాట్ సమీపంలో నిర్వహించనుంది. అంతిమ యాత్ర ఉదయం 9.30 గంటలకు ఏఐసీసీ ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమౌతుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.ప్రస్తుతం మన్మోహన్ సింగ్ పార్థివ దేహం మోతీలాల్ నెహ్రూ రోడ్డులోని ఆయన నివాసంలో ఉంది. ఉదయం వరకు ప్రజలు అక్కడి వచ్చి నివాళులు అర్పించవచ్చు. డిసెంబర్ 28న అంటే శనివారం ఉదయం 8 గంటలకు ఆయన భౌతిక కాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్తాం. అక్కడ ఉదయం 8.30 నుంచి 9.30 మధ్య ప్రజలు, పార్టీ కార్యకర్తలు నివాళులు అర్పించేందుకు అవకాశం ఇస్తాం. 9.30 గంటల తరువాత అక్కడి నుంచి శ్మశాన వాటికకు మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర మొదలవుతుంది" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు.

ఘన నివాళులు

అనారోగ్య సమస్యలతో దిల్లీ ఎయిమ్స్‌లో గురువారం రాత్రి తుదిశ్వాస విడిచిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహాన్ని ఆయన నివాసానికి తరలించారు. పలువురు ప్రముఖులు మన్మోహన్ నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ పుష్పాంజలి

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ, ఆ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ సహా పలువురు పార్టీ నేతలు మన్మోహన్ సింగ్ భౌతికఖాయం వద్ద పుష్పాంజలి ఘటించారు. మన్మోహన్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాజకీయపార్టీల ముఖ్యనేతలు, ముఖ్యమంత్రులు కూడా మన్మోహన్ నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు.

సెల్యూట్‌జి

భారత సైన్యం తరఫున సైనికాధికారులు మాజీ ప్రధానికి నివాళి అర్పించారు. పార్థివదేహాన్ని ఉంచిన పేటికపై జాతీయ జెండా ఉంచి సెల్యూట్ చేశారు.

గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయాం - కేంద్ర కేబినెట్

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కేంద్ర కేబినెట్ శుక్రవారం సంతాపం తెలిపింది. మన్మోహన్ గొప్ప రాజనీతిజ్ఞుడని, విశిష్ట నాయకుడిని కొనియాడింది. ప్రధాని మోదీ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో, మాజీ ప్రధాని మృతికి సంతాప సూచికంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. తరువాత సంతాప తీర్మానాన్ని ఆమోదించారు.

జనవరి 1 నుంచి 7 రోజులపాటు సంతాప దినాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా జాతీయ జెండాను అవనతం చేసింది. అంతేకాదు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలకు హాఫ్‌డే సెలవు ప్రకటించింది.

గొప్ప స్నేహితుడిని కోల్పోయాం - ప్రపంచ దేశాలు

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై ప్రపంచ దేశాలకు చెందిన నేతలు సంతాపం తెలిపారు. మన్మోహన్‌ను ఒక ఛాంపియన్‌గా, దూరదృష్టి గల ఆర్థికవేత్తగా, భారతదేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా అభివర్ణించారు. తమ దేశాలతో భారత్‌కు ఏర్పడిన బంధంలో మన్మోహన్ సహకారాన్ని, స్నేహపూర్వక సంబంధాలను గుర్తు చేసుకున్నారు.మన్మోహన్ సింగ్ ఓ ఛాంపియన్ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల అమెరికా సంతాపం ప్రకటించింది. భారత దేశ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలిపింది. భారత్ – అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్య గొప్ప ఛాంపియన్లలో మన్మోహన్ ఒకరని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకన్ కొనియాడారు. గత రెండు దశాబ్దాల్లో భారత్–అమెరికా కలిసి సాధించిన ప్రగతిలో చాలా వాటికి మన్మోహన్ పునాది వేశారని అన్నారు. భారత్–అమెరికా మధ్య పౌర అణు సహకార ఒప్పందం ముందుకు తీసుకెళ్లడానికి మన్మోహన్ నాయకత్వం దోహదం చేసిందని తెలిపారు. భారత్‌లో ఆర్థిక సంస్కరణలు, వేగవంతమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించిన నేతగా మన్మోహన్‌ను గుర్తుంచుకుంటారని బ్లింకన్ పేర్కొన్నారు. భారత్ –అమెరికా మధ్య సంబంధాల బలోపేతానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, అంకిత భావాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ మరణవార్త తననెంతో బాధించిందని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ అన్నారు. మన్మోహన్ అసాధారణమైన తెలివితేటలు, చిత్తశుద్ధి, వివేకం కలిగిన వ్యక్తి అని అన్నారు. భారతదేశం తన ప్రియమైన కుమారుల్లో ఒకరిని కోల్పోయిందని అఫ్గాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్ అన్నారు. మన్మోహన్ మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మన్మోహన్ మృతి చెందడం భారత్, రష్యాకు తీరని లోటు అని, ఇది ఉద్విగ్నభరిత క్షణమని, ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలకు డాక్టర్ మన్మోహన్ సింగ్ అందించిన సహకారం ఎనలేనిదని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ అన్నారు. ఆర్థికవేత్తగా మన్మోహన్ నైపుణ్యం, భారతదేశ పురోగతికి ఆయన నిబద్ధత, సున్నిత ప్రవర్తన కొనియాడదగినవని తెలిపారు.భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఇక లేరనే వార్త వినడానికి చాలా బాధగా ఉందని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు ఎప్పుడూ ఆనందాన్ని కలిగించేదని మాల్దీవుల మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్ అన్నారు. మన్మోహన్ ప్రవర్తన పిల్లలపై తండ్రి చూపే దయలా ఉండేదని, మాల్దీవులు ఓ మంచి స్నేహితుడిని కోల్పోయిందని అన్నారు. మన్మోహన్ మృతిపై నేపాల్ మాజీ ప్రధాని పుష్ప కమల్ దహల్ ప్రచండ సంతాపం తెలిపారు. దూరదృష్టిగల, అసాధారణ రాజనీతిజ్ఞుడిని కోల్పోవడంపై విచారం వ్యక్తం చేశారు. మన్మోహన్‌ను దూరదృష్టి గల ఆర్థికవేత్తగా, భారతదేశ ఆర్థిక సరళీకరణ రూపశిల్పిగా శ్రీలంక మాజీ అధ్యక్షుడు మహింద రాజపక్స అభివర్ణించారు. మన్మోహన్ మృతిపై విచారం వ్యక్తం చేశారు.

గురువు, మార్గదర్శిని కోల్పోయాను

- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ

టిమీడియా,డిసెంబర్ 27, న్యూఢిల్లీ :

తన గురువు, మార్గదర్శిని కోల్పోయానని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ భౌతికకాయానికి శుక్రవారం రాహుల్ గాంధీ నివాళులర్పించారు. కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , కె.సి.వేణుగోపాల్, దేవేంద్రయాదవ్, పలువురు ఇతర పార్టీ నేతలు నివాళులర్పించారు .మన్మోహన్‌సింగ్ జీ భారతదేశాన్ని అపారమైన వివేకం మరియు సమగ్రతతో నడిపించారు. ఆయన వినయం, ఆర్థిక శాస్త్రంపై లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తిగా నిలిచాయి. కౌర్, కుటుంబసభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి" అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పేర్కొన్నారు. తాను గురువు, మార్గదర్శిని కోల్పోయానని, ఆయనను అభిమానించే లక్షలాది మంది గర్వంగా స్మరించుకుంటారని అన్నారు.

రూ.79 వేలు దాటిన బంగారం

- అదే బాటలో వెండి..!

టిమీడియా,డిసెంబర్ 27, ఢిల్లీ:

అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ పతనం కావడంతోపాటు జ్యువెల్లరీ వ్యాపారుల నుంచి కొనుగోళ్లకు మద్దతు లభించడం, ఉక్రెయిన్–రష్యా యుద్ధం, మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో ఇన్వెస్టర్లకు బంగారం స్వర్గధామంగా కనిపిస్తున్నది. దీంతో దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పెరిగిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.350 పుంజుకుని రూ.79,200లకు చేరుకున్నది. గురువారం తులం బంగారం ధర 78,850 వద్ద స్థిర పడింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.350 పెరిగి రూ.78,800 పలికింది. ఇక వరుసగా నాలుగో సెషన్‌లో శుక్రవారం కిలో వెండి ధర రూ.900 వృద్ధి చెంది రూ.91,700లకు చేరుకున్నది. నాలుగు సెషన్లలో కిలో వెండి ధర రూ.3,550 వృద్ధి చెందింది.నెలాఖరులో బ్యాంకర్లు, దిగుమతి దారుల నుంచి డిమాండ్ పెరిగిపోవడంతో డాలర్‌పై రూపాయి విలువ భారీగా పతనమైంది. శుక్రవారం ఫారెక్స్ మార్కెట్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ దాదాపు రెండేండ్ల రూ.85.80లకు పతనమైంది. తిరిగి ఆర్బీఐ జోక్యంతో ట్రేడింగ్ ముగిసే సమయానికి 23 పైసల నష్టంతో రూ.85.50 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ కాంట్రాక్ట్ ఫిబ్రవరి డెలివరీ ధర రూ.56 క్షీణించి రూ.76,771లకు చేరుకున్నది. మార్చి డెలివరీ సిల్వర్ కాంట్రాక్ట్స్ కిలో ధర రూ.27 పతనమై రూ.89,609లకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ గోల్డ్ ధర 13.70 డాలర్లు పడిపోయి 2,640.20 డాలర్లు పలికింది. కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ వెండి ధర 0.74 శాతం పతనంతో 30.17 డాలర్లకు చేరుకుంది.

మన్మోహన్ సింగ్ తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడు : కేసీఆర్

టిమీడియా,డిసెంబర్ 27, హైదరాబాద్:

తెలంగాణ ఉద్యమం సమయం నుంచి రాష్ట్రం ఏర్పాటు వరకు మన్మోహన్ సింగ్ అందించిన సహకారాన్ని తెలంగాణ సమాజం ఎన్నటికీ మరిచిపోదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. భారత్‌లో ఆర్థిక సంస్కరణల రూపకర్తగా మన్మోహన్ సింగ్ దేశానికి అద్భుతమైన సేవలు అందించారని ప్రశంసించారు. మన్మోహన్ సింగ్‌తో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. తెలంగాణ కోసం తాము ఉద్యమించిన సమయంలో ప్రతి సందర్భంలోనూ ఆయన మనోధైర్యాన్ని నింపారని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ఏర్పాటయిందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిదన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అత్యంత ఆప్తుడు అన్నారు. ఆయనకు బీఆర్ఎస్ తరఫున ఘననివాళి అర్పిస్తున్నామన్నారు. మన్మోహన్ అంత్యక్రియలకు హాజరుకావాలంటూ కేటీఆర్ ను, ఎంపీలను కేసీఆర్ ఆదేశించారు.

వరల్డ్ ఫేమస్ యూనివర్సిటీల్లో చదువు

తండ్రి బాటలో మన్మోహన్ సింగ్ కుమార్తెలు

టిమీడియా,డిసెంబర్ 27, న్యూఢిల్లీ :

మాజీ ప్రధాని డాక్టర్? మన్మోహన్ సింగ్ ఒక గొప్ప ఆర్థికవేత్త, అపర మేధావి, ఆర్థిక సంస్కర్తగా అందరికీ తెలుసు. నిరాడంబరంగా జీవితాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 'నేను మసకగా ఉన్న కిరోసిన్ దీపం వెలుగులో చదువుకున్నాను. నేను ఇప్పుడు ఇలా ఉన్నానంటే కారణం నా చదువే' అని గతంలో ఓ సందర్భంలో చెప్పారు మన్మోహన్. అందుకే ఆయన వ్యక్తిగత జీవితం ప్రస్తావన వస్తే అందులో ముఖ్యంగా చర్చించుకునేది ఆయన చదువు గురించే. విద్య పట్ల మన్మోహన్ సింగ్?కు ఉన్న శ్రద్ధ ఆయన పిల్లల విజయాల్లో కనిపిస్తుంది. మన్మోహన్? ముగ్గురు కుమార్తెలు ఉపిందర్ సింగ్, అమృత్ సింగ్, దామన్ సింగ్ తండ్రి బాటల్లోనే నడిచారు. ప్రఖ్యాత విద్యాసంస్థల్లో చదువుకుని వారి కెరీర్లలో అద్భుత విజయాలు సాధించారు. అనేక మైలురాళ్లు దాటారు. వీరు సాధించిన విజయాలు ఏంటి? ఇప్పుడు ఏం చేస్తున్నారో ఈ కథనంలో తెలుసుకుందాం.

ఉపిందర్ సింగ్

ఉపిందర్ సింగ్ ఒక చరిత్రకారిణి. అశోక విశ్వవిద్యాలయంలో హిస్టరీ ప్రొఫెసర్?గా పనిచేస్తున్నారు. అంతకుముందు ఉపిందర్ సింగ్ దిల్లీ యూనివర్సిటీలో చరిత్ర విభాగం అధిపతిగా పనిచేశారు. ఆమె దిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్? కాలేజీ, మాంట్రియాల్?లోని మెక్?గిల్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. హార్వర్డ్, కేంబ్రిడ్జ్, లైడెన్ యూనివర్సిటీల్లో ఉపిందర్? సింగ్?కు ఫెలోషిప్‌లు ఉన్నాయి. 2009లో ఆమెకు సోషల్ సైన్సెస్? విభాగంలో ఇన్ఫోసిస్ బహుమతి లభించింది.ఉపిందర్ సింగ్ ప్రాచీన భారతీయ చరిత్ర, పురావస్తు శాస్త్రం, రాజకీయ సిద్ధాంతాలపై చాలా పరిశోధనలు చేశారు. అంతేకాకుండా భారతదేశ చరిత్ర, రాజకీయాల గురించి అనేక పుస్తకాలు రచించారు. ఉపిందర్ సింగ్ రాసిన పుస్తకాలలో "ఏ హిస్టరీ ఆఫ్ ఏన్షియంట్ అండ్ ఎర్లీ మెడీవల్ ఇండియా", "పొలిటికల్ వాయ్?లెన్స్ ఇన్ ఏన్షియంట్ ఇండియా" వంటివి పుస్తకాలు ప్రశంసలు పొందాయి.

అమృత్ సింగ్

అమృత్? సింగ్ ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది. స్టాన్?ఫోర్డ్ లా స్కూల్?లో ప్రాక్టీస్ ఆఫ్ లా ప్రొఫెసర్?గా పనిచేస్తున్నారు. అంతేకాకుండా రూల్ ఆఫ్ లా ఇంపాక్ట్ ల్యాబ్‌కు వ్యవస్థాపక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కూడా వ్యవహరించారు. అమృత్? సింగ్– యేల్? లా స్కూల్, ఆక్స్?ఫర్డ్?, కేంబ్రిడ్జ్? యూనివర్సిటీల నుంచి డిగ్రీ పట్టాలు అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా క్లిష్టమైన మానవహక్కుల కేసులకు ప్రాతినిధ్యం వహించారు. హింస, ఏకపక్ష నిర్బంధ పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడటం అందులో ఒకటి.యూరోపియన్ కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్, ఆఫ్రికన్ కమిషన్ ఆన్ హ్యూమన్ అండ్ పీపుల్స్ రైట్స్‌తో కూడా అమృత్? సింగ్ పనిచేశారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలనపై ఆమె చేసిన రచనలు ది న్యూయార్క్ టైమ్స్, ది గార్డియన్ వంటి ప్రఖ్యాత అంతర్జాతీయ పబ్లికేషన్లలో ప్రచురితమయ్యాయి.

దమన్ సింగ్ వ్యక్తిగత, విశ్లేషణాత్మక రచనలకు ప్రసిద్ధి చెందిన నిష్ణాత రచయిత దమన్ సింగ్. 1963లో చండీగఢ్?లో జన్మించిన దమన్ సింగ్?ను తండ్రి మన్మోహన్ సాంస్కృతిక, మేధో సంపత్తి వారసురాలిగా చూడొచ్చు. తన తల్లిదండ్రుల వ్యక్తిగత జీవితం ఆధారంగా "స్ట్రిక్లీ పర్సనల్: మన్మోహన్ అండ్ గురుశరణ్" అనే పుస్తకం రాశారు దమన్ సింగ్. "ది సేక్రేడ్ గ్రోవ్", "నైన్ బై నైన్" వంటి ఆమె ఇతర రచనలు– స్టోరీ టెల్లర్?గా ఆమె బహుముఖ ప్రజ్ఞను ప్రతిబింబిస్తాయి.

నేటినుండితెలుగు రచయితల మహాసభలు

- తెలుగు భాషను రేపటి తరానికి అందించేందుకు కార్యాచరణ

టిమీడియా,డిసెంబర్ 27, విజయవాడ:

ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కేబీఎన్ కళాశాల కేంద్రంగా ఈ నెల 28, 29 తేదీల్లో 2 రోజుల పాటు 3 వేదికలపై 25కు పైగా సదస్సులు, కవిత్వం, సాహితీ సమ్మేళనాలు జరగబోతున్నాయి. రేపటి తరం కోసం : ప్రపంచ తెలుగు రచయితల సంఘం, కృష్ణా జిల్లా రచయితల సంఘం, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు నిర్వహిస్తున్నారు. ఈ మహాసభలకు దేశవిదేశాల నుంచి భాషాభిమానులు, రచయితలు, కవులు, విద్యార్థులు 1500 మందికి పైగా తరలి వస్తారని నిర్వహకులు అంచనా వేస్తున్నారు. మరో వంద మంది ప్రముఖులు అతిథులుగా హాజరు కానున్నారు. 'రేపటి తరం కోసం – మనం ఏ మార్పు కోరుతున్నాం?' అనే అంశంపై సదస్సులు, చర్చాగోష్ఠి, సాహిత్య కార్యక్రమాలు జరుగుతాయి. తెలుగు భాషను రేపటి తరానికి మరింత ప్రభావవంతంగా చేరవేయడానికి ఎలాంటి మార్పులు తేవాలనే కార్యాచరణను అందరూ కలిసి రూపొందిస్తారు

శనివారం కార్యక్రమాలు : ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో మొదటి రోజు పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణంలోని రామోజీరావు ప్రధాన వేదికపై ఉదయం 9.30 గంటలకు ప్రారంభోత్సవ సభ జరగనుంది. సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, రాష్ట్ర శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు, ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు, మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజా కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. మహాసభల గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

సాయంత్రం వరకు ప్రధాన వేదికపై తెలుగు వెలుగు, శాస్త్ర సాంకేతిక రంగం, పత్రికలు, ప్రచురణలు, ప్రసార రంగాలు తదితర అంశాలపై సదస్సులు ఉంటాయి. అలాగే మహిళా ప్రతినిధులు, సాంస్కృతికరంగ ప్రతినిధుల సదస్సులు జరుగుతాయి. మరో 2 వేదికలపై కవిత్వం, సాహిత్యం, విద్యా రంగ ప్రతినిధుల సదస్సులు, కవులు, యువ కలాల సమ్మేళనాలు నిర్వహించనున్నారు.

ఆదివారం కార్యక్రమాలు : మహాసభల్లో రెండో రోజు రామోజీరావు ప్రధాన వేదికపై ఉదయం 9 గంటల నుంచి సదస్సులు ప్రారంభం అవుతాయి. ఇతర రాష్ట్రాల ప్రతినిధులు, రాజకీయ ప్రతినిధులు, సాహితీ సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. సాయంత్రం 5.30 గంటలకు జరిగే ముగింపు సభలో మంత్రి కందుల దుర్గేష్ హాజరవుతారు. మరో 2 వేదికల పైనా ఉదయం నుంచి వరుసగా కవులు, యువ కలాల సమ్మేళనం, పరిశోధన రంగం, భాషోద్యమం, బాల సాహిత్యంపై సదస్సులు జరగనున్నాయి.

ఆ మూడు మృతదేహాలపై బలమైన గాయాలు

3లో..

అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్

3లో..

హైకోర్టులో కేటీఆర్‌కు స్వల్ప ఊరట

3లో..

పోలీస్ పల్లెగా అన్నారం

- 50 మందిని అందించిన గ్రామం
- మరో 25 మంది హెూంగార్డులు

టి మీడియా, డిసెంబర్ 27, కరీంనగర్ :

ఆటలపై మక్కువ, ఉజ్వల భవిష్యత్తుపై ఆరాటం ఆ గ్రామం నుంచి ఏకంగా 50 మంది ఖాకీ ఉద్యోగం సాధించేలా చేసింది. మరో 25 మంది హెూంగార్డులూ ఉన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం గ్రామం స్పెషల్ స్టోరీ ఇది. ఈ గ్రామంలో మొత్తం జనాభా 6,225 మంది. ఇక్కడ వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాలే ఎక్కువ. మొట్టమొదటి సారిగా 1981 సంవత్సరంలో ఏనుగుల అంజయ్య కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. దాంతో ఈ ప్రస్థానానికి బీజం పడింది. ఐటీఐ చేసిన ఆయన మొదటి ప్రయత్నంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

అప్పుడే బీజం

మానకొండూర్ పాఠశాలలో ఎన్‌సీసీ విభాగం ద్వారా అలవడిన క్రమశిక్షణ, ఆటలపై మక్కువ నాడు ఉద్యోగం ఎంపిక ప్రక్రియకు ఎంతో దోహదపడ్డాయని అంజయ్య పేర్కొన్నారు. 1992 మరో అడుగుపడి, ఇద్దరు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. ఆ తర్వాత నుంచి చాలా మంది యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఫోకస్ పెట్టారు. ఇంకాస్త కష్టపడితే తామూ ఉద్యోగం సాధించవచ్చని యువకులు గట్టిగా ప్రయత్నం చేస్తూ వస్తున్నారు. 1995లో ఆ ఊరి నుంచి ఒక్కసారే 4 మంది పోలీసు ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఇదే స్ఫూర్తితో 1998లో నలుగురు, 2000లో 6 మంది, 2002లో ఇద్దరు, 2008లో 4 మంది, 2009 4 మంది, 2012లో నలుగురు, 2018లో 6 మంది, 2009లో నలుగురు, 2012లో నలుగురు, 2018లో ఆరుగురు, 2023లో ఆరుగురు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. వారికితోడు కేంద్ర సాయుధ బలగాల్లో 5 మంది, అగ్నిమాపక శాఖలో ముగ్గురు ఎంపికయ్యారు. ఇదే గ్రామానికి చెందిన శంకర్ అనే హెడ్ కానిస్టేబుల్, పోలీస్ కావాలనే సంకల్పంతో ఉన్న యువతకు ఆరేళ్ల నుంచి ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. అన్నారం నుంచి ఇప్పటివరకు దాదాపు 250 మంది యువకులు పోలీస్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేశారు. ఒకట్రెండు మార్కులతో ఉద్యోగానికి ఎంపిక కాని వారున్నారు. చివరిసారిగా జరిగిన ఉద్యోగ భర్తీ ప్రక్రియలో ఈ గ్రామం నుంచి 40 మంది అభ్యర్థులు పాల్గొనగా, ఆరుగురు ఉద్యోగాలు సాధించారు. ఇప్పటి వరకు ఎంపికైన వారిలో పాకాల రాజిరెడ్డి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా రిటైర్ అవ్వగా, ఆరెల్లి రాజ్‌కుమార్ ఫింగర్‌ప్రింట్ విభాగంలో సీఐ విధులు నిర్వహిస్తున్నారు. మార్క రాజయ్య ఏఎస్సైగా పని చేస్తున్నారు. తమకూ ఉద్యోగాలు వచ్చేవరకు ప్రయత్నాన్ని కొనసాగిస్తామంటున్నారు ఈ ఊరి యువత.

పీహెచ్‌డీ స్టూడెంట్ సూసైడ్ కేసు

- తండ్రితో సహా ముగ్గురు నిందితుల అరెస్టు
- పరారీలో సూత్రధారి

టి మీడియా, డిసెంబర్ 27, క్రైమ్ :

తండ్రి చేసిన అప్పుకు తనను బలి చేశారంటూ నిన్న సూసైడ్ చేసుకున్న పీహెచ్‌డీ విద్యార్థిని దీప్తి ఆత్మహత్య కేసులో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. ?దీప్తిని మానసికంగా వేధించిన అనిత, ఆమె తండ్రి సోమయ్యతో పాటు దీప్తి తండ్రి సంగీతరావును నాచారం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్తైన కానిస్టేబుల్ అనిల్, ఆమె సోదరుడు సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. హబ్సిగూడలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని దీప్తిని వేధించడంతో మనస్తాపానికి గురై నిన్న(గురువారం) దీప్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న కానిస్టేబుల్ అనిల్, సైదులును కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు తెలిపారు. నాచారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పులివర్తి దీప్తి(28) ఐఐసీటీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్?గా పనిచేస్తున్నారు. ఆమె తండ్రి సంగీతరావు ఐఐసీటీలోనే పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఆయనకు డీజీపీ కార్యాలయంలో పనిచేస్తున్న బెల్లా అనిత్?తో పరిచయం ఉంది. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తామని సంగీతరావు వారి వద్ద 15లక్షలు తీసుకున్నారు. రెండేళ్లు గడిచినా ఉద్యోగం ఇప్పించకపోవడంతో అనిల్ తన డబ్బులు తిరిగి ఇవ్వాలని సంగీతరావును అడిగాడు. అంతటితో ఆగకుండా దీప్తిని కూడా డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు. తన తండ్రికి తాను దూరంగా ఉంటున్నానని తనకు సంబంధం లేదని చెప్పినా వినలేదు. ఆమెపై చీటింగ్ కేసు పెట్టడంతో పాటు సివిల్ కేసు వేయడంతో దీప్తి మనస్తాపానికి గురైంది. గురువారం ఈ కేసులతో పోరాడటం తన వల్ల కాదంటూ రాత్రి 10 గంటల సమయంలో సెల్ఫీ వీడియో తీసి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి దీప్తి మృతి చెందింది, ఆమె ఫోన్?ను చెక్? చేయగా సెల్ఫీ వీడియో బయటపడింది.

సాంకేతిక వ్యవస్థపై అవగాహన ఉండాలి.. కొయ్యూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

టిమీడియా,డిసెంబర్ 27,మల్లూర్ రావు:

శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని, సాంకేతిక వ్యవస్థపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు, సిబ్బందికి కాటారం డీఎస్పీ రాంమోహన్ రెడ్డి సూచించారు. మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ ను గురువారం డీఎస్పీ తనిఖీ చేసి కార్యాలయంలో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీలించారు. పాత నేరస్తులపై నిఘా పెట్టాలని డీఎస్పీ సూచించారు. స్టేషన్కు వచ్చిన బాధితులకు పూర్తి భరోసా ధైర్యం ఇచ్చేలా పోలీసు విచారణ చేపట్టాలన్నారు. కేసుకు సంబంధించిన పూర్వాపరాలను ఫిర్యాదుదారులకు ఎప్పటికప్పుడు వివరించాలన్నారు. ఫిర్యాదుదారుడు నేరు గా పోలీసుస్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసేలా స్నేహ పూర్వక వాతావరణం కల్పించాలని సూచించారు. దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. డయల్ 100, పోలీస్ విధుల పట్ల ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కాటారం సీఐ నాగార్జునరావు, కొయ్యూరు ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంటు దగ్గర ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

టిమీడియా,డిసెంబర్ 27, ఢిల్లీ:

పార్లమెంట్ భవన్ దగ్గర ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ చనిపోయాడు. ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్ కు చెందిన జితేంద్ర అనే వ్యక్తి రెండ్రోజుల క్రితం పార్లమెంటు భవనం దగ్గర ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. బాగ్‌పత్‌లో అతని కుటుంబంపై రెండు కేసులు నమోదైన కారణంగానే కలత చెంది సూసైడ్ చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే, ఎలాంటి సూసైడ్ నోట్ లభ్యం కాలేదని తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. ఆత్మహత్యాయత్నం తర్వాత జితేంద్రను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నించారు. బాధితుడిని వెంటనే రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలం నుంచి పెట్రోలు స్వాధీనం చేసుకున్నారు. జితేంద్ర పెట్రోల్ పోసుకుని నిప్పంటిచుకున్నాడని%%%అందుకే అతని శరీరం చాలా ఎక్కువ భాగం కాలిపోయిందని అధికారులు చెప్పుకొచ్చారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్ ముందు భద్రతా సిబ్బందిని మోహరించారు. ఇకపోతే, 95 శాతం కాలిన గాయాలతో శుక్రవారం తెల్లవారుజామున 2.23 గంటలకు జితేంద్ర చనిపోయినట్లు అధికారులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం జితేంద్ర మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు వెల్లడించారు.

మార్పుల వల్లే భూప్రకంపనలు

- భూమి పైపొరలలోనే వచ్చాయన్న శాస్త్రవేత్తలు

టిమీడియా,డిసెంబర్ 27, ఎన్జీఆర్? :

ప్రకాశం జిల్లా ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలో ఇటీవల వచ్చిన భూప్రకంపనల వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హైదరాబాద్? నుంచి వచ్చిన ఎన్జీఆర్?ఐ బృందం స్పష్టం చేసింది. ఈనెల 21వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ప్రకాశం జిల్లాలో వరుస భూప్రకంపనలు సంభవించాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్? నుంచి ఎన్జీఆర్ఐ బృందం ముండ్లమూరు, తాళ్లూరులో పర్యటించి ప్రజల్లో మనోధైర్యాన్ని నింపే ప్రయత్నం చేసింది. ఈ బృందం ఆయా ప్రాంతాల్లో పర్యటించి భూస్థితిగతులను పరిశీలించింది. గుండ్లకమ్మ నది పరివాహక ప్రాంతం అయిన ఈ ప్రదేశంలో 1967లో ఒకసారి భూకంపం సంభవించింది. మళ్లీ ఇన్ని రోజులకు ఇప్పుడు సంభవించడం వల్ల నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సభ్యులు ఈ ప్రాంతానికి వచ్చి పరిశీలించారు. ఇటీవల అద్దంకి చుట్టుపక్కల ప్రాంతాల్లో మొదటిరోజు రిక్టర్ స్కేల్ పై 3.1 పరిమాణంతో వచ్చిన మాట వాస్తవమేనని, రెండు, మూడవ రోజు క్రమంగా ఆ తీవ్రత తగ్గుతూ వచ్చిందని, దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్త సురేశ్ అన్నారు. ఈ ప్రకంపనలపై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఇవి కేవలం భూమి పై పొరలలో ప్రకంపనలు రావడం మూలంగానే ఈ శబ్దాలు వినిపిస్తున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి శబ్దాలు మాత్రమే రావడం వల్ల ప్రమాదాలకు సంకేతం కాదని తెలిపారు. నదిపరివాహక ప్రదేశమైన గుండ్లకమ్మ నది ఆవరణలో ఉండటం వలన ఈ ప్రాంతంలో భూకంపాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే దీనిపై పెద్దగా ఆందోళన పడాల్సిన అవసరం లేదు. అధిక వర్షపాతం, వాతావరణ మార్పులు, భూ పరిభ్రమణంలో క్రమంగా వచ్చే మార్పుల వల్ల ఇవి సంభవిస్తాయి. దీనిపై అవగాహన లేనివారు మరొకరిని భయభ్రాంతులకు గురి చేయడం తగదు". - సురేశ్, ఎన్?జిఆర్ఐ శాస్త్రవేత్త

టెట్ హాల్ టికెట్లు విడుదల

- డౌన్‌లోడ్ చేసుకోండి ఇలా

టి మీడియా, డిసెంబర్ 27, హైదరాబాద్ బ్యూరో :

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్?) 2024 -2 హాల్? టికెట్ల విడుదలయ్యాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ హాల్?టికెట్లను అందుబాటులోకి తెచ్చింది. ఈ పరీక్షలు ఆన్?లైన్?లో (కంప్యూటర్? బేస్డ్? టెస్టులు) నిర్వహించారు. పరీక్షలను పేపర్?-1, పేపర్?-2 రూపంలో నిర్వహిస్తారు. రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఒక సెషన్, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు రెండో సెషన్? పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ తేదీల్లో పరీక్షలు : జనవరి 8,9,10,18 తేదీల్లో టెట్? పేపర్? -1 పరీక్ష బీ జనవరి 2,5,11,12,19,20 తేదీల్లో పేపర్?-2 పరీక్ష నిర్వహిస్తారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులు కావాలంటే తప్పనిసరిగా టెట్?లో అర్హత సాధించాల్సిందే. అర్హత సాధించకపోతే మరి నియామకం లేనట్లే. వారే టీచర్స్? రిక్రూట్?మెంట్? టెస్ట్?రాయడానికి అర్హులు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టెట్? -1 పరీక్షను నిర్వహించి అందులో అర్హత పొందిన అభ్యర్థులకు డీఎస్సీ పరీక్ష నిర్వహించి నియామకాలను చేపట్టింది. ఇప్పుడు మళ్లీ డీఎస్సీ నోటిఫికేషన్? రిలీజ్? చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవడంతో టెట్?-2ను నిర్వహిస్తోంది. సరైన ప్రణాళికా ప్రకారం చదివితే టెట్?లో మంచి మార్కులు సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఎక్కువ మార్కులు సాధిస్తే డీఎస్సీ పరీక్షలో మెరిట్? లభిస్తోంది. దీంతో అందరి కంటే ముందు వరుసలో జాబ్? కోసం మీరు ఉంటారని తెలుపుతున్నారు. సబ్జెక్ట్స్?పై పట్టు సాధిస్తే ఇంకా మంచిదని అంటున్నారు.

ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి ముందుగా కింద ఇచ్చిన హాల్‌టికెట్ డౌన్‌లోడ్ టీజీటెట్ పై క్లిక్? చేయండిఅక్కడి నుంచి నేరుగా https://tgtet2024. aptonline.in/tgtet/HallticketFront ఇందులోకి తీసుకొని వెళుతుంది. డీటెల్స్? దగ్గర జర్నల్? నంబర్? ఉంటుంది. అక్కడ జర్నల్? నంబర్? ఎంటర్? చేయాలి. దాని పక్కనే పుట్టిన తేదీని ఎంటర్? చేయాలి(ఎస్ఎస్‌సీ సర్టిఫికేట్‌లో ఎలా ఉందో అలా)దాని తర్వాత పక్కనే ప్రోసీడ్?()పై క్లిక్ చేస్తే మీ హాల్ టికెట్ వస్తుంది. దాన్ని పీడీఎఫ్? రూపంలో ప్రింట్ తీసుకొండి(రెండు హాల్?టికెట్లు జెరాక్స్ తీసుకుంటే మంచిది)

రాష్ట్ర స్థాయి సీఎం కప్ హాకీ టోర్నమెంట్ లో విజయం

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :

హైద్రాబాద్ గచ్చిబౌలి క్రీడా స్టేడియం లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ హాకీ టోర్నమెంట్ లో తొలిరోజు వరంగల్ జిల్లా పై 3-14 తో విజయం సాధించారు. ఈ టోర్నమెంట్ లో కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ క్రీడాకారునిగా పాల్గొన్నారు. క్రీడాకారులకు బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగే%శీ%దర్ రాష్ట్ర హబూబ్ నగర్ జిల్లా జట్టు క్రీడా కారులను అభినందిస్తూ క్రీడా దుస్తులు అందజేశారు. మహబూబ్ నగర్ జిల్లా హాకీ జట్టుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చరవాని ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ , మేనేజర్ బొలమోని కుమార్, జట్టు కోచ్ మన్యం యాదవ్, కోశాధికారి నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఏర్పాటులో మన్మోహన్ సింగ్ ప్రత్యేక పాత్ర

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యేక రాష్ట్ర బిల్లును ఆమోదింపజేసిన ఆర్థిక అసమాన్యుడు. భారతదేశ ఆర్థిక స్థిరత్వం కోసం ఎన్నో మహత్తరమైన పథకాలను రూపొందించిన మన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హస్తమయం దేశానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. 2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగినాయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 27, దేవరకద్ర :

దేవరకద్ర మండల కేంద్రంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొబ్బాలి ఆంజనేయులు తల్లి అనారోగ్యంతో చనిపోగా పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పట్టణంలోని పొట్టేలు హనుమంతు రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని పార్థివాధ్యానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అన్నా సార్ గ్రామంలో గత నాలుగు రోజులు క్రితం మరణించిన శివయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో గాంధీనగర్ 20 వ వార్డుకు చెందిన నీలం బాలమ్మ మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. పాల్గొన్న నాయకులు వార్డు నాయకులు అందరూ కలిసి మరణించిన నీలం బాలమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

మా లేఖలకూ దర్శన భాగ్యం కలిగించండి

- టీటీడీకి మంత్రి కొండా వినతి

టి మీడియా, డిసెంబర్ 27, నంద్యాల :

తెలంగాణ భక్తులకు తిరుమలలో ప్రాధాన్యం ఇవ్వాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే లేఖలను తిరుమలలో అనుమతించాలని తెలంగాణ అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాశాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనార్థం తెలంగాణ మంత్రి రాత్రి ఆలయానికి చేరుకున్నారు. దేవస్థానం ఈవో శ్రీనివాసరావు ఆమెకు స్వాగతం పలికారు. ఆమె కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రికి అర్చకులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. రెండు రాష్ట్రాల ప్రజలు సురక్షితంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా శ్రీ వెంకటేశ్వర స్వామికి భక్తులు ఉన్నారని, వారి కోరిక మేరకు తిరుమల దేవస్థానంలో భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫారసు లేఖలను తిరుమలలో అనుమతించాలని డిమాండ్ చేశారు. భక్తుల విన్నపాలపై ఏపీ ప్రభుత్వం తమ విజ్ఞప్తిని పరిష్కరిస్తుందని ఆశిస్తున్నానన్నారు. టీడీటీ తరపున తెలంగాణలో ధర్మ ప్రచారానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను ఈ ప్రభుత్వం అనుసరించాలని కోరారు.

జిల్లా ముఖ చిత్ర క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ముఖ చిత్ర క్యాలెండర్ ఆవిష్కరించిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప కుటుంబం, మార్కెట్ చైర్మన్, మాజీ స్టేట్ బోర్డ్ మెంబర్, ఆటో కార్మికులు. కాలమానిని ఆవిష్కరించిన వారందరూ మాట్లాడుతూ వనపర్తి చరిత్ర గురించి ఒక క్యాలెండర్లో రూపకల్పన చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను అభినందిస్తూ, ఇలాంటి ప్రయోగం ఎవరూ చేయలేదని జిల్లా నలుమూలల ఉన్న చరిత్ర కలిగిన ప్రతి ఫోటో దాని వివరాలు పొందుపరుస్తూ క్యాలెండర్ ఇలా కూడా చేయవచ్చా అని నిరూపించిన ఐక్యవేదిక కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిఎస్సి విశ్వేశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ మాజీ బోర్డు మెంబర్ తిరుమల మహేష్, కౌన్సిలర్ ఖాజా, రామ్ రెడ్డి, నరసింహ, కొత్తగొల్ల శంకర్, గౌని కాడి యాదయ్య, కే.బి నరసింహ, సతీష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి

టీ మీడియా ,డిసెంబర్ 27 ,ఆత్మకూర్:

ఆత్మకూర్ రెవిన్యూ డివిజన్ సాధన కోసం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసిన రెవిన్యూ డివిజన్ సాధన సమితి. గత ఐదు సంవత్సరాల నుండి రెవిన్యూ డివిజన్ కొరకు పోరాడుతున్నామని గత ఎలక్షన్లలో చాలామంది ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కచ్చితంగా రెవెన్యూ డివిజన్ తీసుకొస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు తీసుకు రాలేదని, మక్తల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా హామీ ఇచ్చారని, ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ చేయాలని ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి కోరింది. ఇట్టి కార్యక్రమంలో రవికాంత్, వర్కటం శ్రీనివాస్ రెడ్డి, భాజాపాషా మోగిలి గంగాధర్ గౌడ్ ,యాదగిరి శెట్టి, బంగారు భాస్కర్, దామోదర్, మహేష్, చికెన్ వెంకటన్న గడ్డం శీను తదితరులు వినతిపత్రం ఇచ్చారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టీ మీడియా ,డిశంబర్ 27,ఎండపల్లి:

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జెఏసి సిఐటీ యూ అదేశాల మేరకు ఎండపల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ. ఈ సమ్మె 27,28,తేదీ రెండు రోజుల టోకెన్ సమ్మె ఉంటుందని ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చేయాలనీ,మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలనీ జీ వో నెంబర్ 60 ప్రకారం కేటగిరిల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికీ వేతనాలు సవరించాలని, పేర్మినెంట్ ఉద్యోగ భద్రత కల్పించాలని,అర్హత అనుభవాలను గుర్తించి అందరికి ప్రొమోషన్స్ కలిపించాలని ఆన్లైన్ లో పేర్లు నమోదు కానీ సిబ్బంది పేర్లు నమోదు చేయాలని,రెండవ పి,ఆర్,సి,పరిధిలోకి పరిగనించాలని పెండింగ్ వున్నా వేతనాలు తక్షణమే ఇవ్వాలి అని వేతనాలు ప్రభుత్వం కార్మికుల బ్యాంకు ఖాతాలో ట్రెజరి ద్వారా జమ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాడ్కాపురం రాజయ్య,గౌరవ అధ్యక్షులు ఇజ్జగిరి స్వామి,ప్రధాన కార్యదర్శి ఆల్కపురం ప్రభాకర్, ఉపాధ్యక్షులు అసాది తిరుపతి,కోశాధికారి చొప్పదండి నర్సయ్య,క్యాషియర్ మంతెన వినోద్,ఆయా గ్రామల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

తెలంగాణ సిఫారసు లేఖలపై టీటీడీశుభవార్త

- వారానికి రెండు సార్లు అనుమతి

టిమీడియా,డిసెంబర్ 27, తిరుమల :

తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనాల కోసం వారానికి రెండు సార్లు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫారసు లేఖలను అనుమతించాలని నిర్ణయించింది. తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించకపోవడంపై కొద్దిరోజులుగా చర్చ జరుగుతోంది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించకపోవడాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా ఖండించారు. తిరుమలలో తెలంగాణ మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల అంశాన్ని టీటీడీ పునఃపరిశీలించింది. సాటి తెలుగు రాష్ట్రంపై ఇలాంటి నిర్ణయం సరికాదని భావించింది. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ బోర్డులోని మెజారిటీ సభ్యులు కూడా కోరారు. దీంతో వారానికి రెండుసార్లు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతించాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది.

నో చెప్పులు, కొరడా దెబ్బలు, ఉపవాస దీక్షలు

- తమిళనాట అన్నామలై శపథ రాజకీయాలు

టి మీడియా, డిసెంబర్ 27,చెన్నై:
తమిళనాట మరోసారి శపథ రాజకీయాలు మొదలయ్యాయా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై చర్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. డీఎంకేను గద్దె దించే వరకు శపథం చేసిన ఆయన, ఎన్నికల్లో విజయం సాధించేంత వరకు చెప్పులు ధరించనని గురువారం తెలిపారు. తాజాగా ఆరు కొరడా దెబ్బలు భరించి మురుగన్‌కు మొక్కు చెల్లించుకున్నారు. అసలు ఏం జరుగుతోందంటే
: చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో ఓ విద్యార్థినిపై అత్యాచార ఘటన రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. తమిళనాడులో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పిపోయాయని, దీనికి అధికార డీఎంకే ప్రభుత్వమే కారణమని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో అన్నామలై డీఎంకే అధికారం కోల్పోయేంత వరకు తాను పాదరక్షలు ధరించబోనని ప్రతినబూనారు.డీఎంకే ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు నేను పాదరక్షలు ధరించను. చెప్పులు లేకుండానే నడుస్తా. ఎన్నికల్లో విజయం సాధించడానికి డబ్బులు ఎరగా చూపం. రూపాయి కూడా పంచకుండా ఎన్నికలకు వెళ్తాం. విజయం సాధించేంత వరకు చెప్పులు ధరించను. రాష్ట్రంలోని ఆరు మురుగన్ క్షేతాలు దర్శించుకునేందుకు 48 గంటల పాటు ఉపవాస దీక్ష చేపడతాను. కోయంబత్తూరులోని తన నివాసంలో ఆరు కొరడా దెబ్బలు భరించి మురుగన్‌కు మొక్కు చెల్లించుకుంటాను" అని అన్నామలై గురువారం తెలిపారు.

చెప్పినట్లే ఆరు కొరడా దెబ్బలు

ఆ మాట ప్రకారమే శుక్రవారం కోయంబత్తూర్‌లోని తన ఇంటి వద్ద బీజేపీ మద్దతుదారులు, మీడియా సమక్షంలో మొక్కు చెల్లించుకున్నారు. ఆరు కొరడా దెబ్బలు భరించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న బీజేపీ కార్యకర్తలు ప్లకార్డులు ప్రదర్శించారు. లైంగిక వేధింపుల ఘటనను ఖండిస్తూ నిందితుడిని ఉరితీయాలని డిమాండ్ చేశారు. స్టాలిన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కొరడా దెబ్బలు భరించడం మన సంస్కృతిలో భాగమే. ఇది ఎవరికీ వ్యతిరేకం కాదు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయానికి మాత్రమే వ్యతిరేకం. అన్నా యూనివర్శిటీలో వెలుగుచూసిన ఘటనపై చర్యలు తీసుకోవాలన్నదే మా లక్ష్యం. గతంలో ఎంతోమంది ఈ ప్రక్రియను అనుసరించారు. దేవుడికి మనల్ని మనం సమర్పించుకునే విధానమే ఇది" అని అన్నామలై తన చర్యను సమర్థించుకున్నారు.మరోవైపు అన్నా యూనివర్సిటీకి చెందిన బాధిత విద్యార్థిని ఫిర్యాదుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌ను లీక్ చేయడంపై అన్నామలై మండిపడ్డారు. ఆమె వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లేలా పోలీసు అధికారుల తీరు ఉందని విమర్శించారు. లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడుపై రౌడీషీట్ తెరవలేదని, డీఎంకేతో అతడికున్న సంబంధాలే అందుకు కారణమని ఆరోపించారు. పక్కా ప్రణాళిక ప్రకారం కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు.

ఆ మూడు మృతదేహాలపై బలమైన గాయాలు

- ఇంతకీ ఆత్మహత్యలా.. హత్యలా?

టి మీడియా, డిసెంబర్ 27, కామారెడ్డి:
ఒకే సమయంలో.. ఒకేచోట.. అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో ఒక ఎస్ఐ, కానిస్టేబుల్, మరో యువకుడు మృతి చెందడం కామారెడ్డి జిల్లాలో కలకలం రేపుతోంది. భిక్కనూరు ఎస్ఐ సాయికుమార్ (32), బీబీపేట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి (30), బీబీ పేటకే చెందిన కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ (29) అనే యువకుడి మృతదేహాలను గురువారం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు నుంచి వెలికి తీశారు. శృతి, నిఖిల్ మృత దేహాలు బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత బయటకు తీయగా, గురువారం ఉదయం 8.30 గంటలకు ఎస్సై సాయికుమార్ మృతదేహం కూడా అదే చెరువులో దొరికింది. మృతులు ముగ్గురికి చాలాకాలం నుంచి పరిచయం ఉన్నట్లు సమాచారం. అసలు ఈ మూడు మరణాలు కూడా అనుకోకుండా వెలుగులోకి వచ్చాయి.ఎస్ఐ సాయికుమార్ ఫోన్ స్విచాఫ్ రావడంతో ఆయన కుటుంబ సభ్యులు బుధవారం పోలీస్ ఉన్నతాధికారులకు తెలపటంతో, ఆయన మొబైల్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు గాలింపు చేపట్టగా.. అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద సాయికుమార్, నిఖిల్ చెప్పులు, సెల్‌ఫోన్లు, శ్రుతి మొబైల్ కనిపించాయి. ఎస్ఐ కారు కూడా చెరువు సమీపంలోనే ఉండడంతో అనుమానంతో గజ ఈతగాళ్లతో చెరువులో గాలించగా మరణాల మిస్టరీ బయటపడింది. దాదాపు 12 గంటల తర్వాత 3 మృతదేహాలు లభ్యమయ్యాయి. పోస్టుమార్టం రిపోర్టు వస్తేగానీ అసలు సంగతి బయటపడదని ఎస్పీ సింధుశర్మ తెలిపారు.వీరి మరణంపై జిల్లాలో తీవ్రంగా చర్చ సాగుతోంది. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్‌ది పేద కుటుంబం. కష్టపడి పైకి వచ్చిన ఆయన ఎస్సై ఉద్యోగం తర్వాత 2022లో కర్నూల్ జిల్లా నంద్యాలకు చెందిన మహాలక్ష్మిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. మహాలక్ష్మి ప్రస్తుతం ఐదు నెలల గర్భవతి. ఎస్సై సాయికుమార్ ఆత్మహత్య చేసుకునేంత పిరికి వాడు కాదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఇక గాంధారి మండలం గుర్జాల్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శ్రుతిది కూడా సాధారణ స్థాయి కుటుంబమే. 2014లో కానిస్టేబుల్‌గా ఎంపికైన ఆమె గాంధారిలో ఆరేళ్లు, కామారెడ్డిలో ఏడాది పాటు విధులు నిర్వహించింది. గతంలోనే వివాహమై విడాకులు కూడా తీసుకున్న శ్రుతి గత 3 ఏళ్తుడి బీబీపేటలో విధులు నిర్వహిస్తుంది. సాయికుమార్ బీబీపేట ఎస్సైగా ఉన్న సమయంలోనే ఆమెతో పరిచయం ఏర్పడిందని, వీరిద్దరూ చనువుగా ఉండేవారని స్థానికులు చెబుతున్నారు. ఆ తర్వాత ఆయన బదిలీపై భిక్కనూరుకు వెళ్లగా, బీబీపేటకు చెందిన నిఖిల్‌తో శ్రుతికి పరిచయం పెరిగింది. ఈమధ్యే బీబీపేట సొసైటీలో తాత్కాలిక ఉద్యోగిగా చేరిన నిఖిలో వయస్సులో శ్రుతి కంటే చిన్నవాడు. వీరు వివాహం కూడా చేసుకోవాలనుకున్నారు. కానీ బీబీపేట కేంద్రంగా మొదలైన వీరి పరిచయాల పర్వం.. చివరకు ముగ్గురి ప్రాణాలను బలి తీసుకుంది. దీంతో వీరి మధ్య నడిచిన వ్యవహారం ఏమిటనేది మిస్టరీగా మారింది.

పరామర్శించిన మాజీ మంత్రి

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :
పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో కావలి పెద్ద నాగన్న భార్య కావలి భాగ్యమ్మ ఈ మధ్యకాలంలో దురదృష్టకరమైన విషయం గోడ కూలి చనిపోయారు. ఈ సందర్భంగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కావలి పెద్ద నాగన్న కుటుంబాన్ని పరమర్శించి ధైర్యం కల్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . కావలి పెద్ద నాగన్న కుటుంబంతో న్యాయవాది వృత్తిలో ఉన్నప్పటి నుంచి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. మాజీ మంత్రి నాగన్న కుమారులకు సూచించారు తండ్రిని బాగా చూసుకోవాలని అనంతరం వెల్టూరు కన్మనూరు బలీదుపల్లి గ్రామాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి సాగు నీరుకు సంబంధించి రాజకీయ అంశాలపై ఆరా తీసి పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. మాజీ మంత్రి వెంట మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమ కారులు ఉన్నారు.

మాజీ ప్రధాని మృతికి సంతాపం: ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 27 ,మక్తల్:
మక్తల్ నియోజకవర్గం కేంద్రం మక్తల్ టౌన్ లో అంబేద్కర్ చౌరస్తానందు భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి ఘన నివాళులర్పించిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి. డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రీవంగా దిగ్భ్రాంతి చెందుతూ మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆయనను స్మరించుకుంటూ దేశానికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

ప్రజలు ఇబ్బంది పడకుండా కొనసాగిన ప్రజావాణి

- దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :
మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్లో శుక్రవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 154 అర్జీలు అందాయి. ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి , స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, అర్జీలపై ఎండార్స్ మెంట్ చేసి చిన్నారెడ్డి, దివ్య సమస్యలను పరిష్కరించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సెలవు దినంగా ప్రకటించినప్పటికీ ఈ సమాచారం తెలియక వచ్చిన ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు సంబంధించి 59, విద్యుత్ శాఖకు 26, రెవెన్యూ శాఖకు 18, హోం శాఖకు 8, వ్యవసాయ శాఖకు 5, ఇతర శాఖలకు సంబంధించి 38 అర్జీలు ప్రజావాణికి అందాయి.

అడవుల్లో గడ్డి క్షేత్రాల పరిశీలన..

టిమీడియా,డిసెంబర్ 27,జన్నారం:
కవ్వాల్ టైగర్ జోన్ లోని ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలోని భర్తన్ పేట్ అడవుల్లో ఉన్న గడ్డి క్షేత్రాలను శుక్రవారం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ హేమంత్(ఐ ఎఫ్ ఎస్) శుక్రవారం పరిశీలించారు. అలాగే అడవుల్లో ఉన్న బర్డ్ వాచింగ్ ప్రాంతాలైన మైసమ్మకుంట,గాని శెట్టి కుంట, ప్రాంతాల్లో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడ్డి క్షేత్రాలను విరివిగా పెంచినట్లయితే అడవుల్లో ఉండే శాఖాహార జంతువులకు ఎంతో ఉపయోగమన్నారు. శాతహార జంతువుల అభివృద్ధికి గడ్డి క్షేత్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. శాఖాహార జంతువులు ఎక్కువగా ఉంటే పులులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. అడవుల్లో గడ్డి క్షేత్రాలను విరివిగా పెంచాలని స్థానిక అటవీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ ఎఫ్ఎస్ఓలు రవి, హనుమంతరావు, ఎఫ్ బి ఓ లు అధికారులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన ..

టిమీడియా,డిసెంబర్ 27,ఆదిలాబాద్ :
అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ డి.జైత్రం అన్నారు. శుక్రవారం రిమ్స్ లో జూనియర్ వైద్యులు, సిబ్బందికి అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఆస్పత్రితో పాటు ఇండ్లలో అగ్ని ప్రమాదం సంబంధించిన ఏ విధంగా వ్యవహరించాలో ప్రయోగాత్మకంగా చూపించారు. ప్రమాదాలు జరిగినప్పుడు బయపడకుండా మంటలను అదుపు చేయడంపై దృష్టి సారించాలన్నారు. పెద్ద ప్రమాదం ఉన్న సమయంలో వెంటనే అగ్రిమాపక శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. అప్పటి వరకు మంటలను అదుపు చేయడంలో ఫైర్ పరికరాలను ఉపయోగించాలన్నారు. ప్రమాదలపై అవగాహన ఉంటే పెద్ద నష్టం జరగకుండా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, అగ్నిమాపక శాఖ లీడ్ ఫైర్మేన్ గులాం యస్థాని, డ్రైవర్ ఆపరేటర్ ప్రదీప్ సింగ్, ఫైర్ ఆఫీసర్లు రాము, అన్వేష్, మధుకర్, సాయిప్రసాద్, ఫేరోజ్ ఖాన్, పృథ్వీరాజ్, అధికారులు పాల్గొన్నారు.

హైకోర్టులో కేటీఆర్‌కు స్వల్ప ఊరట

- ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దని ఉత్తర్వులు

టి మీడియా, డిసెంబర్ 27, హైదరాబాద్ బ్యూరో :
ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దని ఉత్తర్వులుఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంపై హైకోర్టులో బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయవద్దన్న ఉత్తర్వులను ఈనెల 31 వరకు పొడిగించింది. కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఇవాళ హైకోర్టు విచారించింది.మరోవైపు హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్?ను అరెస్టు చేయొద్దంటూ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ కౌంటర్?పై కేటీఆర్ తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు.సమయం కోరిన అదనపు ఏజీ : ఈరోజు జరిగిన విచారణ సందర్భంగా పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి కౌంటర్ దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించింది. ఏసీబీ దాఖలు చేసిన కౌంటర్?నే దాన కిషోర్ కౌంటర్?గా పరిగణలోకి తీసుకోవాలా అని అదనపు అడ్వకేట్ జనరల్?ను కోర్టు ప్రశ్నించింది. కౌంటర్?పై నిర్ణయాన్ని తెలపడానికి అదనపు అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి సమయం కోరారు. ఈనెల 30వ తేదీ వరకు అరెస్టు చేయొద్దంటూ జారీ చేసిన ఉత్తర్వులను తదుపరి విచారణ వరకు పొడిగించాలని, కేటీఆర్ తరపు న్యాయవాదులు కోరడంతో న్యాయమూర్తి అంగీకరిస్తూ 31వ తేదీ వరకు పొడిగించారు. తదుపరి విచారణను కూడా ధర్మాసనం అదేరోజుకు వాయిదా వేసింది.కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్?పై ఈనెల 20న హైకోర్టులో విచారణ జరిగింది. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో తనపై ఏసీబీ నమోదు చేసిన ఎఫ్?ఐఆర్?ను రద్దు చేయాలని ఆయన పిటిషన్? వేశారు. అయితే ఈ కేసులో ప్రాథమిక దర్యాప్తు పూర్తైనందున ఈ సమయంలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు.ఇరువురి వాదనల తరువాత ఉన్నత న్యాయస్థానం కేటీఆర్?ను ఈనెల 30 వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈనెల 27న కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఆదేశాల ప్రకారమే ఇవాళ ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. పరిశీలించిన ధర్మాసనం కేటీఆర్?ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దని ఉత్తర్వులు జారీచేస్తూ విచారణను వాయిదా వేసింది.

అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్

- విచారణ వాయిదా వేసిన కోర్టు

టి మీడియా, డిసెంబర్ 27, హైదరాబాద్ బ్యూరో :
సినీ నటుడు అల్లు అర్జున్ బెయిట్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. బెయిల్ పిటిషన్ కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసులు సమయం కోరగా నాంపల్లి కోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది. పుష్ప సినిమా బెనిఫిట్ షో రోజున సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతల బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ శుక్రవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన వర్చువల్‌గా న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు.

కేసు వెనక్కి తీసుకుంటాను : శ్రీతేజ్ తండ్రి భాస్కర్

మరోవైపు ఇదే ఘటన విచారణను నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. దీనిపై తదుపరి విచారణను జనవరి 10వ తేదీన చేపట్టనున్నట్లు తెలిపింది. అల్లు అర్జున్ రిమాండ్‌పైనా విచారణ ఆ రోజే జరగనుంది. కాగా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై హీరో అల్లు అర్జున్ మంగళవాపం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. మూడున్నర గంటలపాటు ఆయన్ను పోలీసులు విచారించారు. వివిధ అంశాలపై ఆయన్ను ప్రశ్నించి వాంగ్మూలం నమోదు చేశారు. ఒకవేళ అవసరమైతే సీన్ రీ కంస్ట్రక్షన్‌లో భాగంగా సంధ్య థియేటర్‌కు రావాల్సి ఉంటుందని పోలీసులు ఆయనకు తెలిపారు.

మీ బండి ఫైనాన్స్‌లో తీసుకున్నారా?

- హైపోథికేషన్" ఇలా తొలగించుకోండి
- ఇందుకోసం స్లాట్ ఇలా బుక్ చేయండి

టి మీడియా, డిసెంబర్ 27, క్రైమ్ :
ప్రస్తుతం నిత్యావసరాల వస్తువులలో బైక్, కారు కూడా చేరిపోయాయి. అందుకే చాలా మంది వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయితే.. లోన్ సహాయంతో వెహికల్స్? కొనేవారే ఎక్కువ. అయితే.. చాలా మంది లోన్ తీర్చిన తర్వాత దాని గురించి మర్చిపోతారు. అప్పు తీర్చేశాం అనే భావనలో ఉండిపోతారు. కానీ ఇది సరికాదు. లోన్? తీర్చేసిన తరువాత కూడా చేయాల్సిన కొన్ని ముఖ్యమైన పనులు ఉంటాయని, ముఖ్యంగా హైపోథికేషన్ తీసేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అసలు హైపోథికేషన్ అంటే ఏమిటి?, దాన్ని ఎలా తొలగించాలి? అన్నది ఈ స్టోరీలో తెలుసుకుందాం..

హైపోథికేషన్ అంటే ఏమిటి: మీరు కారు లేదా బైక్ ఫైనాన్స్? మీద కొన్నప్పుడు, సంబంధిత రుణం ఇచ్చిన బ్యాంకు లేదా ఫైనాన్స్ కంపెనీ పేరు మీద 'రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్' (ఆర్‌సీ) ఉంటుంది. దీన్నే హైపోథికేషన్ అంటారు. అంటే, చట్టపరంగా మీ బండికి యజమాని ఆ బ్యాంకు అన్నమాట. కాబట్టి మీరు లోన్? తీర్చేసిన తరువాత హైపోథికేషన్ తొలగించి ఆర్?సీని మీ పేరు మీదకు మార్చుకోవాల్సి ఉంటుంది.

హైపాథికేషన్ తొలగింపు కోసం అవసరమైన పత్రాలు

బ్యాంక్నో అబ్జెక్షన్ సర్టిఫికేట్,ఫైనాన్షియర్, యజమాని సంతకం, స్టాంపుతో ఫారం 35 (2 కాపీలు),ఒరిజినల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ,పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికేట్,యజమాని ఐడి ప్రూఫ్ (ఆధార్, పాన్, ఓటర్),యజమాని డ్రైవింగ్ లైసెన్స్ , అడ్రస్? ప్రూఫ్,?హైపోథికేషన్

తొలగింపు కోసం స్లాట్ బుకింగ్ ఎలా:

ముందుగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను ఓపెన్? చేయండి. https://transport.telangana.gov.in/ హోమ్‌పేజీలో ఆన్‌లైన్ సేవలు మరియు చెల్లింపులు ఆప్షన్?పై క్లిక్? చేయాలి.అప్పుడు మీకు కొత్త పేజీ ఓపెన్? అవుతుంది.రిజిస్ట్రేషన్? కాలమ్?లో హైపోథికేషన్/ కిరాయి కొనుగోలు/ లీజు రద్దు ఓ టి పి ఆప్షన్?పై క్లిక్? చేయాలి. స్క్రీన్? మీద కనిపించే హైపోథికేషన్/ కిరాయి కొనుగోలు/ లీజు రద్దుబాక్స్?లో టిక్? చేసి మీ దగ్గర ఒరిజినల్? ఆర్?సీ ఉందో లేదా అవును లేదా కాదు బాక్స్?లో టిక్? చేసి %ఉన% ఆప్షన్?పై క్లిక్? చేయండి.ఆ తర్వాత స్క్రీన్? మీద కనిపించే బాక్స్?లో బండి నెంబర్?, చాసిస్? నెంబర్?లోని లాస్ట్?5 డిజిట్స్?, ఫోన్? నెంబర్? ఎంటర్? చేసి కోసం అభ్యర్థన ఆప్షన్?పై క్లిక్? చేయాలి.ఆ తర్వాత ఓటీపీ, క్యాప్చా ఎంటర్? చేసి సమర్పించండి బటన్?పై క్లిక్? చేస్తే స్క్రీన్? మీద మీ వెహికల్? వివరాలు కనిపిస్తాయి.ఆ వివరాలు వెరిఫై చేసుకుని కొనసాగించు ఆప్షన్?పై క్లిక్? చేయాలి.మీరు అగ్రిమెంట్? మీద సంతకం చేసిన తేదీ, నెంబర్?ను ఎంటర్? చేయండి.ఆ తర్వాత కావాల్సిన డాక్యుమెంట్లు అప్?లోడ్? చేయాలి.ఆ వివరాలు అన్నీ సరిచూసుకుని ఆప్షన్?పై క్లిక్? చేస్తే స్లాట్స్? కనిపిస్తాయి.అప్పుడు మీకు అనుకూలమైన స్లాట్?ను సెలెక్ట్? చేసుకుని పుస్తకం ఆప్షన్?పై క్లిక్? చేయాలి.ఆ తర్వాత స్లాట్? బుకింగ్? కోసం పేమెంట్? చేయాలి. పేమెంట్? పూర్తైన తర్వాత మీకు స్లాట్? బుక్? అయినట్లు వివరాలు కనిపిస్తాయి. స్లాట్? బుకింగ్? తర్వాత ప్రాసెస్? ఇప్పుడు అవసరమైన డాక్యుమెంట్లు తీసుకుని మీరు స్లాట్? బుక్? చేసిన తేదీన రోజు ఆర్టీవో ఆఫీసుకు వెళ్లండి. దీనికి సంబంధింత అధికారి వద్దకు వెళ్లిన తర్వాత అతను మీ వివరాలు ఎంటర్? చేసుకుని అప్రూవల్? కోసం వేరే అధికారి వద్దకు పంపిస్తారు.ఆ తర్వాత హైఫాథికేషన్? క్యాన్సిల్? ఫీ పే చేయాలి.ఇప్పుడు అన్ని పత్రాలనూ సంబంధిత అధికారికి సబ్మిట్? చేయాలి.అనంతరం ఆ అధికారి ఓ రిసిప్ట్? ఇచ్చి హైపాథికేషన్ లేకుండా కొత్త ఆర్‌సీ మీ పేరున తీసుకునేందుకు ఫలానా తేదీన రమ్మని చెబుతారు. ఆరోజున వెళితే మీకు కొత్త ఆర్సీ ఇస్తారు.

రెచ్చిపోయిన వైఎస్సార్సీపీ నేత

- ఎంపీడీవోపై దాడి

టిమీడియా,డిసెంబర్ 27, అన్నమయ్య:
ఎంపీపీ గది తాళాలు ఇవ్వలేదని ఎంపీడీవోపై వైఎస్సార్సీపీ నేత దాడి చేసిన ఘటన అన్నమయ్య జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జిల్లాలోని గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై అదే ప్రాంతానికి చెందిన వైఎస్సార్సీపీ నేత సుదర్శన్ రెడ్డి, ఆయన అనుచరులు విచక్షణా రహితంగా దాడి చేశారు. గాలివీడు ఎంపీపీ పద్మావతమ్మ కుమారుడు సుదర్శన్ రెడ్డి దాడికి పాల్పడినట్లు ఎంపీడీవో పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఎంపీపీ గది తాళాలు ఇవ్వాలని సుదర్శన్ రెడ్డి ఎంపీడీవోని అడగడంతో ఎంపీపీ లేనిదే గది తాళాలు ఇచ్చేది లేదని జవహర్ బాబు చెప్పారు. అయితే తమకే ఎదురు చెబుతావా అంటూ ఆగ్రహించిన సుదర్శన్ రెడ్డి, ఆయన అనుచరులు ఒక్కసారిగా ఎంపీడీవోపై పిడి గుద్దులు కురిపించారు. అనంతరం దాడి చేసిన వైఎస్సార్సీపీ నాయకులు కేకలు వేసుకుంటూ కార్యాలయం బయటికి వచ్చారు. దాడి చేసిన సమయంలో పోలీసులు కూడా ఆ ప్రాంతంలో ఉండడంతో వారందరినీ బలవంతంగా బయటకు తీసుకొచ్చారు.కార్యాలయం బయటకు వచ్చిన వైఎస్సార్సీపీ నేత సుదర్శన్ రెడ్డి అనుచరులు ఎంపీడీవోపై బూతులు తిట్టుకుంటూ వెళ్లారు. కార్యాలయంలోనే వైద్యులు ఎంపీడీవోకి ప్రాథమిక చికిత్స అందించి అక్కడి నుంచి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎంపీడీవోపై దాడికి పాల్పడిన వైఎస్సార్సీపీ నాయకుడు సుదర్శన్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని ఎస్పీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై ఎంపీడీవో ఫిర్యాదు మేరకు గాలివీడు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.
గది తాళాలు ఇవ్వనందుకు సుదర్శన్‌రెడ్డి, ఆయన అనుచరులు నా మీద దాడి చేశారు. అడ్డొచ్చిన నా మేనల్లుడిపైనా దాడి చేశారు. నన్ను కొట్టిన తర్వాత అరగంటపాటు కార్యాలయంలోనే ఉన్నారు. రాత్రిలోగా నన్ను చంపేస్తామని సుదర్శన్‌రెడ్డి బెదిరించాడు. వైఎస్సార్సీపీ నేతల నుంచి నాకు ప్రాణహాని ఉంది. ప్రభుత్వం నాకు రక్షణ కల్పించాలి. సుదర్శన్‌రెడ్డి తన అనుచరులతో వచ్చి ఆ గదిలో మందు తాగుతూ ఉంటాడు. ఇవాళ గది తాళాలు ఇవ్వలేదని నాపై మూకుమ్మడిగా దాడి చేశారు. జవహర్‌బాబు, ఎంపీడీవో

ఆర్థిక సహాయం అందించిన సంఘ రమేష్

టీ మీడియా ,డిశంబర్ 27,ఎండపల్లి :
మండలం లొని రాజారాం పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గన్నెరువరం చంద్రయ్య(చందు)ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మరణించాడు.మృతుడు అతి నిరుపేద కుటుంబం అని తెలుసుకొన్న వ్యాపార వెత్త సంగ రమేష్ మృతుని భార్య పిల్లలను పరామర్శించి వారి కుటుంబానికి 20,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకున్నాడు.

లోన్ యాప్ దారుణం

- న్యూడ్ ఫొటోలను పంపిస్తానంటూ బెదిరింపులు
- ఆమె కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి దూషణలు

టిమీడియా,డిసెంబర్ 27,సూళ్లూరుపేట:
ఈఎంఐ డబ్బులు కట్టలేదని ఓ యువతి న్యూడ్? ఫొటోలను